W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





11-4-2026 వరంగల్




02

## ఒంటికి యోగా మంచిదేగా

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి


# WARANGAL URBAN CO-OP. BANK LTD.,

మహా పత్రిక





దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు
మా ఖాతాదారులకు, వాటాదారులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, అధికారులకు, మిత్రులకు

శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు గారు
ఛైర్మన్
వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,

శుభాకాంక్షలతో..



OUR BRANCHES

| | | |
|---|---|---|
| **Warangal Branch :** Regd.Office : H.No.8-10-32,1st Floor, Near Akarapu Vari Petrol Pump, JPN Road, Warangal Cell : 95023 30055 | **Kashibugga Branch :** Admn.Office : H.No.11-15-107, 'O' City Road, Kashibugga, Warangal, Cell : 87902 72083 | **Hanamkonda Branch :** H.No.4-8-27&28, 1st Floor, Opp. Govt. Junior College, Hanamkonda. Ph : 0870 - 2455028 |
| **Naimnagar Branch :** H.No.5-11-469, Gopalpur 'X' Road, Naimnagar, Hanamkonda. Cell : 99899 00755 | **NGO's Colony Branch :** Sumangali Function Hall, NGO's Colony Road, Hanamkonda, Warangal. Cell : 90002 85851 | **Parkala Branch :** H.No.6-318, 319, Main Road, Parkal, Dist. Warangal. Cell : 99899 00255 |

| | | | |
|---|---|---|---|
| **Gopalpur Branch :** H.No.35-2-1135/2, Jawahar Nagar Junction, Gopalpur, Hanamkonda. Cell : 90634 48118 | **Waddepally Branch :** H.No.1-1-114/1, Prashanth Nagar, Waddepally, Hanamkonda. Cell : 90634 48120 | **Jangaon Branch :** H.No.2-6-22, Kurmawada, Near Nehru Park, Jangaon. Cell : 90634 48119 | **Mahabubabad Branch :** H.No.1-6-93/10/A, Gummuduru RTC Bus Stand Road, Bypass Road, Mahabubabad. Cell : 87907 76007 |



కేవలం 10 ని॥లలో గోల్డ్ లోన్స్
మా వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,
శాఖల నుంచి ఋణ సదుపాయం కలదు.

DIGITAL SERVICES
Google Pay
Pay
PhonePe
paytm

DIGITAL SERVICES : IMPS / UPI - PHONE-PE, G.PAY, PAYTM, LOCKERS AVAILABLE

- కరెంట్ ఖాతా
- సేవింగ్ ఖాతా
- ఫిక్స్‌డ్ డిపాజిట్
- రికరింగ్ డిపాజిట్
- వెహికిల్ లోన్స్
- క్యాష్ క్రెడిట్ లోన్స్
- ఓవర్ డ్రాఫ్ట్
- పర్సనల్ లోన్స్
- Core Banking
- CTS Clearing
- RTGS / NEFT
- ATM
- Pos (Point of Sale)
- ECS / NACH
- E Commerce
- IMPS /UPI

Rate of Interest On Deposits (W.E.F 01-10-2025)

| PERIOD | INTEREST | |
|---|---|---|
| | GENERAL | SENIOR CITIZENS |
| 30 - 45 Days | 4.50 % | - |
| 46 - 90 Days | 5.00 % | - |
| 91 - 180 Days | 6.00 % | - |
| 181 Days to upto 1 Year | 6.50 % | - |
| Above 1 Year to upto 2 Years | 7.50 % | 8.00 % |
| Above 2 Years to upto 3 Years | 8.00 % | 8.50 % |
| Above 3 Years to upto 5 Years | 8.25 % | 8.75 % |
| Above 5 Years | 7.50 % | 8.00 % |


## ట్రిపుల్ మర్డర్స్ మిస్టరీని ఛేదించిన పోలీసులు

- ఆడ పిల్ల జన్మనిస్తుందనే భార్య ఇద్దరు పిల్లల హత్య
- తొమ్మిది మంది అరెస్ట్
- మరో ఇద్దరు నిందితులు పరారీ
- వివరాలు వెల్లడించిన వరంగల్ సీపి



05

06

## అంగన్వాడీ టీచర్లకు అండగా ప్రభుత్వం

అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని, వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమం నిర్వహించారు.

FOLLOW: @ANNTELUGU
11-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు



## భద్రకాళి బండ్ పనులను సకాలంలో పూర్తి చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

మహా వరంగల్ బ్యూరో: భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి 29వ డివిజన్ పరిధిలో భద్రకాళి బండ్‌పై జరుగుతున్న పనులను, అలాగే 12 మోరీల వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్, కలెక్టర్ డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. అనంతరం పోతన నగర్ లో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను సందర్శించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈలు రాజ్ కుమార్, సంతోష్ కుమార్, ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్





**మహా వరంగల్ బ్యూరో:** అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పరిధిలోని 60వ డివిజన్‌లో వడ్డేపల్లి ప్రాంతాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, శానిటేషన్ పరిస్థితులు, అలాగే వడ్డేపల్లి బండ్‌పై కొనసాగుతున్న పనులను పరిశీలించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే వడ్డేపల్లిలోని పబ్లిక్ టాయిలెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణను పరిశీలించారు. అనంతరం వడ్డేపల్లి బండ్‌పై జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా ఈట్ స్ట్రీట్ పనులను పరిశీలించిన కలెక్టర్, నెలాఖరులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. సివిల్ హార్టికల్చర్ పనులను సమాంతరంగా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి, డి.ఎం హెచ్.ఓ డా. అప్పయ్య, ఈఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం



**హన్మకొండ మహా:** సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యమని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హనుమకొండ జిల్లాలో వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం,యోగ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై ప్రారంభించి, స్వయంగా యోగాసనాలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, మన దేశంలో పుట్టిన యోగా విధానం నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రాముఖ్యత పొందిందన్నారు. యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. లండన్ వంటి విదేశీ నగరాల్లో కూడా చిన్నారులకు వారానికి ఒక రోజు యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుండటం, యోగా ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, ముఖ్యంగా ముప్పై సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా యోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని, మందులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానీమన్ జయంతి ఆయుష్ దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి పార్క్‌లో ఆ మహనీయుని చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత హోమియో, ఆయుర్వేద వైద్య సేవలతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, ఆయుష్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్. మహేంద్ర కుమార్ , జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాను కుమార్,డిఎం హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, డాక్టర్ రజిత, డాక్టర్ శోభ, డాక్టర్ కిరణ్ కుమార్, ఫార్మసిస్ట్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# యోగాతోనే ఆరోగ్యవంతమైన జీవితం

## యోగాతో శారీరక మానసిక ఒత్తిళ్లను జయించవచ్చు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**మహా వరంగల్ బ్యూరో:** యోగాతో శారీరక మానసిక ఒత్తిళ్లను జయించవచ్చు అని శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతకు యోగనే ఓ చక్కటి మార్గమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రజాపాలన--ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య థీమ్ -- 5వ రోజు సందర్భంగా శుక్రవారం ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవం" వేడుకలు ఖిలా వరంగల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం స్వయంభూ దేవాలయం వద్ద నిర్వహించిన యోగ ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా యోగ ఆసనాలు చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శామ్యూల్ హనుమాన్ (ఫాదర్ ఆఫ్ ఆయుష్) జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఖిలా వరంగల్‌లోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటుచేసిన ఆయుష్ హెల్త్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆయుష్ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎం. రాజు, డీపీఎం రాజు, నేచురోపతి మెడికల్ ఆఫీసర్ డా. అమృత వల్లి, ఆయుష్ వైద్యులు డా. రాజేందర్, డా. రాము, డా. శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు, నర్సులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# డ్రా పద్ధతిలో 18 మంది లబ్ధిదారుల ఎంపిక

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వెండింగ్ యూనిట్ లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ ఎంపికలో మొత్తం 18 మంది లబ్ధిదారులు ఎంపిక కాగా, అందులో జనరల్ కేటగిరీకి చెందిన 13 మంది, ఎస్సీ కేటగిరీకి చెందిన 3 మంది, ఎస్టీ కేటగిరీకి చెందిన 1 వ్యక్తి మహిళా కేటగిరీకి చెందిన 1 వ్యక్తి ఉన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్ విలువ రూ.75 000 కాగా, జనరల్ కేటగిరీ వారికి 40 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ మహిళా కేటగిరీలకు 60 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్ డిఏ, జిల్లా మత్స్యశాఖ అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్య నిర్వాహక అధికారి, జిల్లా మత్స్య కార్మిక సహకార సంఘం ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ ఆన్లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

## నిర్వాహకుడితో సహా 12 మంది అరెస్ట్

## కేసును చేదించిన వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ నగరంలో ఐపీఎల్ సీజన్ ను అడ్డం పెట్టుకుని ఆన్లైన్ వేదికగా సాగుతున్న భారీ క్రికెట్ బెట్టింగ్ రాకెట్ ను వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎంతో చాకచక్యంగా ఛేదించారు. కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ ఆన్లైన్ దందాను గుర్తించి, నిర్వాహకుడు గట్ల రాజేష్ తో పాటు మరో 11 మంది పందెం రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు సిఆర్ఐసి 666.లైవ్ అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్, హన్మకొండ, జనగామ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ ఉద్యోగులు, దినసరి కూలీలను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా క్రికెట్ పై ఆన్లైన్ బెట్టింగ్ కొనసాగిస్తున్నారు. వీరందరికీ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశ చూపి సామాన్యులను జూదం వైపు మళ్ళిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించిన టాస్క్ ఫోర్స్ బృందం, నిందితుల నుంచి రూ.1 06 000 నగదుతో పాటు బెట్టింగ్ కోసం ఉపయోగిస్తున్న 12 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకుంది. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం కేయూసీ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మాట్లాడుతూ జూదం, క్రికెట్ బెట్టింగ్ అనేవి చట్టరీత్యా నేరమని, ఇలాంటి ఆన్లైన్ జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ హెచ్చరించారు. ముఖ్యంగా బెట్టింగ్ నిర్వహించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని యువత, కార్మికులు ఇటువంటి వ్యసనాలకు బాని సై జీవితాలను నాశనం చేసుకోవద్దని, అలాగే కుటుంబాన్ని రోడ్డుపాలు చేయకూడదని ఆయన సూచించారు.






# రాయపర్తి మండలం ఏకే తండాలో దారుణం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలోని ఏకే తండాలో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. 21 ఏళ్ల ఓ యువతి పై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన అనంతరం ఉరివేసి హత్య చేశారన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి రావూరు తండాకు చెందిన నలుగురు యువకుల పై మృతురాలి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నిన్న రాత్రి రావూరు తండాకు చెందిన నలుగురు యువకులు యువతి పై అఘాయిత్యానికి పాల్పడ్డారు. తీవ్ర రక్తస్రావం కావడంతో యువతి మృతి చెందిందని, కాగా దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు నిందితులు ఆమెను ఉరివేసి చంపారని బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట మార్చురీకి తరలించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని , నిందితులను అరెస్ట్ చేయడంలో జాప్యం చేస్తున్నారని మృతురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి బంధువులు, తండా వాసులు వర్ధన్నపేట మార్చురీ ముందున్న జాతీయ రహదారి పై ధర్నాకు దిగి నిందితులను వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేసే వరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించ నివ్వబోమని రోడ్డుపై బైఠాయించారు. దీంతో జాతీయ రహదారి పై ట్రాఫిక్ నిలిచిపోయింది. నిందితులుగా భావిస్తున్న యువకులు నిత్యం గంజాయి మత్తులో ఉండేవారని, ఆ మత్తులోనే ఇంతటి ఘాతుకానికి ఒడిగట్టారని యువతి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి సాగు, విక్రయాలు పెరిగిపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని వారు మండి పడుతున్నారు. ఈ ఘటన పై పోలీసులు స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వీరిని శాంతింప చేసేందుకు అధికారులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది.

# సెల్ టవర్ బ్యాటరీల చోరులు అరెస్ట్



**మహా వరంగల్ బ్యూరో:** నిర్మానుషమైన ప్రదేశాల్లోని సెల్ టవర్లను లక్ష్యంగా చేసుకుని బ్యాటరీల చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను హసన్పర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాకు చెందిన ఐదుగురు సభ్యులను పట్టుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి రూ. 1.98 లక్షల విలువైన 144 బ్యాటరీలు, రూ. 2.60 లక్షల నగదు, రెండు ట్రాలీలు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకెళ్తే.. వరంగల్ సీపీ సన్ప్రీత్ సింగ్ తెలిపిన వివరాలు వెల్లడించిన ప్రకారం నల్గొండ జిల్లాకు చెందిన కొంపల్లి గణేష్ (ప్రధాన నిందితుడు), శివాజీ, సుధాకర్, నరసింహ, సురేష్లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇందులో సుధాకర్, శివాజీలకు సెల్ టవర్ మెకానిజం, జనరేటర్ రిపేర్లపై పూర్తి అవగాహన ఉంది. టవర్లలోని కొన్ని బ్యాటరీలు తొలగించినా టవర్ పనిచేస్తుందనే విషయాన్ని గుర్తించిన దొంగిలించిన వీరు, గుట్టుచప్పుడు కాకుండా బ్యాటరీలను దొంగిలించేవారు. బ్యాటరీలను మహారాష్ట్రలోని గడ్చిరోలిలో విక్రయించి, వచ్చిన డబ్బుతో నిందితులు జల్సాలు చేసేవారు. రాత్రి సమయాల్లో చెరువుల్లో చేపలు దొంగిలించే మరో గ్యాంగ్తో వీరికి పరిచయం ఏర్పడటంతో, చేపల వేట సాకుతో సెల్ టవర్లను రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడేవారు. ఇలా వరంగల్ కమిషనరేట్, యాదాద్రి, నల్గొండ, సూర్యపేట జిల్లాల్లో మొత్తం 13 చోరీలకు వీరు పాల్పడ్డారు. గత నెల 3న హసన్పర్తి మండలం అనంతసాగరం లోని సెల్ టవర్లో 48 బ్యాటరీలు మాయమవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. టెక్నాలజీ నిందితుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున దేవన్నపేట శివారు ఓఆర్ఆర్ టోల్ గేట్ వద్ద నిందితులు దొంగిలించిన సొత్తును తరలిస్తుండగా మాటువేసి పట్టుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభకనబరిచిన డీసీపీ ధార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్సైలు దేవేందర్, సుజిత్ రెడ్డి, సిబ్బందిని సీపీ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా అభినందించారు.

# త్రిబుల్ మర్డర్స్ మిస్టరీని ఛేదించిన పోలీసులు

- ఆడ పిల్ల జన్మనిస్తుందనే భార్య ఇద్దరు పిల్లల హత్య
- తొమ్మిది మంది అరెస్ట్, మరో ఇద్దరు నిందితులు పరారీ
- వివరాలు వెల్లడించిన వరంగల్ సీపి



**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలంగా మారిన భార్య ఇద్దరు బాలికల హత్యకు సంబంధించి కేసులో హత్య గురైన మృతురాలి భర్తతో పాటు ఈ హత్యలకు పరోక్షంగా కారణంగా నిలిచిన మరో తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు వరంగల్ జిల్లా, పున్నెలు గ్రామానికి చెందిన యం.డి అజారుద్దీన్ (29)తో పాటు, నిందితుడి కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన యం.డి చాంద్‌పాషా (49),యం.డి సలీహా (45), యం.షరోద్దీన్ (25)లతో పాటు బసిక స్రవంతి (32), కడిపికొండ, బాల్నె పార్ధు (47) నెక్కొండ, బొమ్మెర మనోహర్(39), గీసుగొండ, లింగాల నరేష్(37), కొండపర్తి, సాట్లరాజు (32),పున్నెలు, వాకుదోట్ భద్రు (60),ఎనుగల్లు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు డాక్టర్ బాల్నె పూర్ణిమ, డాక్టర్ ఎస్ రవళీ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియాకు వివరాలను వెల్లడిస్తూ.. ఐనవోలు మండలం పున్నెలు గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు అజారుద్దీన్ ఇదే గ్రామానికి చెందిన మృతురాలు ఫరహాత్ ను 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి హుమేరా (09), ఆయేషా (06) జన్మనిచ్చారు. కాని నిందితుడి కుటుంబ సభ్యులకు కుమారుడు పుట్టాలని కోరిక వుండేది. 2021, 2022 సంవత్సరాల్లో మృతురాలు గర్భం దాల్చడంతో తిరిగి అడ పిల్లకు జన్మనిస్తుందనే అపనమ్మకంతో ప్రధాన నిందితుడితో పాటు అతని కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన మందుల షాపు నిర్వహిస్తున్న సట్ల రాజు, తో పాటు మిగితా నిందితులు ఆర్ ఎంపి నరేష్, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్, కాజీపేటలోని సురక్షా హస్పటల్ డాక్టర్ రవళి, నర్సు స్రవంతి, నెక్కోండ కు చెందిన ఉపేందర్ హస్పటల్ డాక్టర్ పూర్ణిమల సహకారంతో నిందితుడు మృతిరాలికి లింగా నిర్ధారణ చేయించి పుట్టబోయేది ఆడ పిల్లయని నిర్ధారించుకోని మృతురాలికి ఇష్టం లేకున్నా రెండు సార్లు నిందితుడు మృతురాలికి ఆబార్షన్ చేయించారు. ఇదే సమయంలో నిందితుడి దూరపు బంధువైన మైనర్ బాలిక పై ప్రేమ పెంచుకున్న నిందితుడు పెళ్ళి చేసుకుంటాను అని మైనర్ బాలికకు నిందితుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో నీకు ఇంతకు ముందే పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు వున్నారు. నేను నిన్న పెళ్ళి చేసుకోనని మైనర్ బాలిక నిరాకరించడంతో, తనకు భార్య పిల్లలు వుండటం కారణంగానే మైనర్ బాలిక పెళ్ళికి అంగీకరించడం లేదని భావించుకొని భార్య పిల్లల పై కక్ష్య పెంచుకున్నాడు. నిందితుడు ఇదే సంవత్సరం మార్చి నెలలో మృతురాలు ఫరహాత్ గర్భం దాల్చడంతో తమకు తిరిగి ఆడపిల్ల జన్మనిస్తుందనే భయంతో నిందితుడు తో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు అబార్షన్ చేయించు కోవాల్సిందిగా పలుమార్లు మృతురాలితో గోడవ పడేవాడు. అలాగే తను ప్రస్తుతం ప్రేమిస్తున్న బాలికను పెళ్ళి చేసుకోవాలంటే భార్య,పిల్లలు బ్రతికుండగా సాధ్యం కాదని, వారిని చంపడం ద్వారా ఇది సాధ్యమని నిర్ణయించుకున్నాడు నిందితుడు. ఇందుకోసం నిందితుడు తాను అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తారీఖు రాత్రి సుమారు 7 50 గంటలకు ఐస్ క్రీం తినిపిస్తానని భార్య పిల్లలను తాను నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ వద్దకు కారులో తీసుకరావడం జరిగింది. పక్కా ప్రణాళిక ప్రకారం నిందితుడు ముందుగానే స్విమ్మింగ్ పూల్ వద్ద సిసి కెమెరాలు, కరెంటు నిలిపి వేయడంతో స్విమ్మింగ్ చేరుకున్న మృతులను నిందితుడు బలవంతంగా స్విమ్మింగ్ లోకి నెట్టివేసి స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయిన భార్య పిల్లలను బలవంతంగా వారు చనిపోయేంత వరకు వారిని నీటిలో ముంచి దారుణంగా హత్య చేసాడు. ఈ ముగ్గురిని హత్య చేసిన అనంతరం నిందితుడు వీరు మరణించినట్లుగా నిర్ధారించుకోని తన భార్య పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చేందారని ప్రచారం చేశాడు. మృతిరాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడు ఆజారుద్దీన్ తన భార్య పిల్లలలను దారుణంగా హత్య చేసినట్లుగా నిర్ధారణకు వచ్చారు. పట్టుబడిన నిందితుల్లో స్రవంతి పై మూడు కేసులు, డాక్టర్ పార్ధు మీద నాలుగు కేసులు, ప్రస్తుతం పరారీ లో వున్న డాక్టర్ పూర్ణిమ పై నాలుగు కేసులు ఉన్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు

ఈ హత్యలకు పాల్పడిన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో, నిన్న సాయంత్రం పోలీసులకు పట్టుపడటం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కేసును పరిష్కరించడంతో పాటు నిందితుడుని పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, గీసుగొండ ఇన్స్ స్పెక్టర్ డీ విశ్వేశ్వర్, మామూనూర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఐనవోలు ఎస్., పర్వతగిరి, మామూనూర్ ఎస్.ఐ లు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీకాంత్, కానిస్టేబుళ్లు హేమకుమార్, శ్రీనివాస్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.




# అంగన్వాడీ టీచర్లకు అండగా ప్రభుత్వం

## పిల్లలకు బోధన తోపాటు నాణ్యమైన పౌష్టికాహారం.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్

**హనుమకొండ మహా:** అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని, వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నాయని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సేవలను స్మార్ట్ ఫోన్ల ద్వారా సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఈ చర్య దోహదపడుతుందని చెప్పారు. అంగన్వాడీ టీచర్లపై ఉన్న పనిభారాన్ని గుర్తించిన ప్రభుత్వం, త్వరలో వారికి శుభవార్త అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అర్హులైన అంగన్వాడీ టీచర్లకు డబుల్ బెడ్‌రూమ్ గృహాలు లేదా స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించేందుకు శాసనమండలి సభ్యులు, సంబంధిత మంత్రులు, మేయర్లతో చర్చించి కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం, ప్రజల మధ్య వారధులుగా పనిచేస్తున్నారని అన్నారు. గర్భిణీలు, బాలింతలు , చిన్నారులకు వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. హార్డ్ వర్క్ నుంచి స్మార్ట్ వర్క్ వైపు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగానే స్మార్ట్ ఫోన్లను అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ, చిన్నారులకు ఆరోగ్యం, విద్య, క్రమశిక్షణ వంటి విలువలను నేర్పించే బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందని చెప్పారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలను ప్రైవేట్ ప్లే స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలతో బోధన సాగించాలని, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు బోధించిన విషయాలను సులభంగా గ్రహిస్తారని తెలిపారు. బోధనతోపాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అక్షయపాత్ర ద్వారా అందిస్తున్నామని చెప్పారు. చిన్నారులను చదువుతో పాటు ఆటలలోనూ పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. సమావేశం అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే, మేయర్, ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల కోసం రూపొందించిన యూనిఫారాలను పంపిణీ చేశారు. ఈనెల 9 నుండి 23 వరకు నిర్వహిస్తున్న పోషణ్ పక్వాడా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీబాయి, కార్పొరేటర్లు ఏనుగుల మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమన్, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్లు ఝాన్సీ, కవిత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

